# మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించాలి:

## –జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి




ఇల్లందు (అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు ) ఇల్లందు కోర్టు ఆవరణంలో మే డే సందర్భంగా ఇల్లందు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మేడే అంటేనే ఒక చరిత్రత్మక దినోత్సవం అని, పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు, సమాన పని వేళలు సమాన వేతనం ఉంటాయని, ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట వారిపై లైంగిక చర్యలకు పాలు పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని, మహిళలకు పని ప్రదేశాలలో యాజమాన్యాలు భద్రతపరంగా బూట్లు, టోపీలు, హ్యాండ్ గ్లౌజులు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, తపాలా సిబ్బంది ,కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మేడే పోరాట స్ఫూర్తితో

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలి







ఇల్లందు( అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు )ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో12సెంటర్లో 139వ, మేడేను ప్రభుత్వ సింగరేణి, కార్యాలయాలు మున్సిపల్, జిసిసి, వ్యవసాయ మార్కెట్ సింగరేణి, గవర్నమెంట్ హాస్పిటల్, డిఆర్ సి బిల్డింగ్, వాటర్ సప్లై జెకె బస్ స్టాప్, సివిల్ ఆఫీస్ జెకె 5 ఓసి డి బ్లాక్, సబ్ జైలు బస్తీజెండలని ఆవిష్కరిచంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్టు ఆఫీస్లో ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన టీ యు సీ ఐ జెండాను జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ యాకుబ్షావలి పాల్గొని మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం చికాగో అమలవీరుల హక్కులను ప్రపంచ కార్మిక వర్గం అనుభవిస్తున్నది. మోడీ ప్రభుత్వం దానికి భిన్నంగా కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా చట్టాలను తయారు చేస్తున్నది. దానిలో భాగంగానే ఎనిమిది గంటల పని విధానంలో మార్పు చేసి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టి నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించింది. . నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈమేడే కార్యక్రమంలో, పార్టీ జిల్లా నాయకులు ఆర్ బోస్, ఎస్ డి రంజాన్ అయ్యోరి జోగయ్య టి యు సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శిలు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం కూనూరి వీరన్న బోళ్ళ సీతారాములు బొల్లి రవి కొత్తపల్లి రఘు భూక్య రాజేష్, రెడ్డే బోయిన గోపి గట్టు ఎలేందర్ ప్రేమ్ భారతి కుమార్, రమణ మాట్ల శ్రీను అరుణ యశోద, భూలక్ష్మి ఉమా మహేష్ సదా పప్పు నందు మోటం సంపత్ భాజ్యు శీను రఫీ రాజు రాజమ్మ రెడ్డి బాబురావు, దూదిమెట్ల ఉమా లక్ష్మి సుమలత సాయి తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు...




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క.నీరజ్(ఎన్ 45 న్యూస్): 10 వ తరగతి -2025 ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన ఉప్పు వైష్ణవి - 572, బొజ్జ అక్షర - 557, బొంకూరి విష్ణు - 542, మారం శ్రావ్య - 542, శిఫానా అంజుమ్ - 537, చింతల లక్ష్మి శ్రీ - 535, గంట సందీప్ - 534, గాండ్ల అనురాగ్ - 512, కంచి శివ సాయి - 504 మార్కులు సాధించిడమే కాకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఒక పటిష్టమైన ప్రణాళికతో, నిరంతరం వివిధ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం మూలంగానే ఈ రోజు అద్భుత ఫలితాలను సాధించడం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం విద్యార్థుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు రజియుద్దీన్, మహేష్, సృజన, రిజ్వాన్, లింగేశ్వర్ పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో ఘనంగా

# బానోత్ హరిప్రియ జన్మదిన వేడుకలు






బయ్యారం, ఎన్ 45 న్యూస్ -ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు బయ్యారం మండలంలోని రామచంద్రాపురంలో కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షులు తాత గణేష్, సింగారపు శీను, ఏనుగుల ఐలయ్య,
రామచంద్రపురం బి.అర్.ఎస్ పార్టీ నాయకులు రాజేష్,లక్పతి,తొట్టి అనిల్,తొట్టి హరీష్,లింగస్వామి,నాగేష్,రామన్న, ప్రసాద్,వీరన్న,నారాయణ రచ్చ చంద్రమౌళి,కీర్తి ఉదయ్ నీలారపు సంపత్ యాదవ్,పోతుగంటి గణేష్,రేఖ యాకయ్య,రాసమల్ల వికాస్
సంగ్యాతండ వీరన్న ,గ్రామ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.